# కర్నూలు | నంద్యాల వార్త

22 మే 2025 గురువారం పేజీలు 4


## సుంకేసుల ప్రాజెక్టు గేటు.. ఎత్తివేత..!

**: ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టుకు భారీ వరద**

**: మూడు గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయానికి నీటి విడుదల**



**కర్నూలు, మే 21, ప్రభాత వార్త :** కర్ణాటక . ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్రా నదికి భారీగా వరద నీరు చేరుతుంది. హగరి, వేదవతి నదుల మీదుగా వర్షపు నీరు కర్నూలు జిల్లాలోని సుంకేసుల రిజర్వాయర్ చేరుకోవటంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరింది. అంతేగాక మరింతగా ఎగువ నుంచి నీటి వరద వస్తుంది. దీంతో సుంకేసుల ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆ మేరకు ప్రాజెక్టు 3 గేట్లు ఎత్తి నీటిని శ్రీశైలం జలాశయానికి వదిలేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1.20 టీఎంసీలు కాగా... ఎగువ నుంచి 13,236 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతుంది . దీంతో మూడు గేట్ల ను ఎత్తి 13,236 నీటిని దిగువకు వదిలివేస్తున్నారు. అదే క్రమంలో కేసీ కెనాల్ కు 159 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఈ సీజన్లో మే నెల మూడో వారం నాటికే ప్రాజెక్టు కు ఎగువ నుంచి వరద నీరు రావటం విశేషం. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టనికి చేరుకోవటం గమనార్హం. మూడు గేట్లు ఎత్తి నీటిని శ్రీశైలం జలాశయానికి వదిలివేయటం మొట్టమొదట సారి. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి 10 రోజుల ముందే కేసీ కెనాల్కు నీటిని విడుదల చేయడం పట్ల రైతులు వరి సాగుకు సిద్ధమవుతున్నారు.



## శ్రీశైలందేవస్థానంకు బదీలిపై వచ్చిన ఉద్యోగుల మాటేంటి..?

**శ్రీశైలంప్రాజెక్టు,మే21,ప్రభాతవార్త**

శ్రీశైల మల్లన్న క్షే త్రంకు ఇతర దేవాలయాల నుండి బదిలీలపై వచ్చిన ఉద్యోగుల మాటేంటి...?క్షేత్రపాలనాధికారికి బదిలీపై వచ్చిన ఉద్యోగుల విషయం తెలియాదా...?రోజులు గడుస్తున్న వారికి ఎక్కడ విధులు నిర్వర్తించాలన్న విషయం తెల్చకపోవడం గమనార్హం.బదిలీపైన వచ్చిన ఉద్యోగులను గాలిల్లో ఉంచడంపై క్షేత్ర ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.ఉద్యోగుల విబాగాల కేటాయింపులో క్షేత్ర పాలనాధికారి జాప్యం చేయడం వెనుక అంతర్యం ఏమిటి...?విధులను కేటాయించకుండా జీతాభత్యాలను ఏ విధంగా చెల్లింపులు జరుపుతారు...?అన్న సందేహాలు ఉద్యోగుల నుండి వెలువడుతున్నాయి.ప్రమోషన్లు ఇచ్చిన ఉద్యోగులకు ఎ విబాగంలో విధులు నిర్వర్తించాలో తెలియదూ...?బదిలీపై వచ్చిన ఉద్యోగులకు విధుల కేటాయింపు ఉండదూ...?ఇది ఎక్కడి పాలనా స్వామి అంటూ ఉద్యోగుల్లో గుసగుసలు ప్రారంభం అయ్యాయి.దీని వెనుక క్షేత్ర పాలనాదికారి ఎటు తెల్చుకోలేక ఉన్నారా...?లేక ఏమైన ఒత్తిళ్లు ఉన్నాయా...?అన్న విషయం ప్రశ్నర్ధాకంగా మారింది. ఉద్యోగులకు విధులు కేటాయించి క్షేత్రపాలనపై పట్టు సాదించాల్సిన అధికారి ఎక్కడి వారిని అక్కడే ఉంచి కాలం వెల్లబుచ్చడంలోని అంతర్మధనం చేయడం ఏమిటని అర్ధం కాని పరిస్థితి ఉద్యోగుల్లో నెలకొంది.ఉద్యోగుల విధుల కేటాయింపు ఎప్పుడు జరుగుతుందా అన్న ఎదురు చూపులు మాత్రమే మిగులుతుండడం జరుగుతుంది.ఈ నిరిక్షణకు శుభం కార్డు ఎప్పుడు పడుతుందా అనే సందేహాలు ఉద్యోగుల్లో ఉత్పన్నమవుతున్నాయి.ఏది ఏమైనప్పటికి క్షేత్ర ఉద్యోగుల విధుల కేటాయింపులపై క్షేత్ర పాలనాదికారి దృష్టి సారించి పరిస్కార మార్గం చూపాలని ఉద్యోగులు కొరుతున్నారు.



## రౌడీల కౌన్సిలింగ్.. కహాని..!

- చోటామోటా రౌడీలే కౌన్సిలింగ్ కు హాజరు
- బడా రౌడీలను స్టేషన్ కు పిలిపించే పరిస్థితి లేదు
- పరామర్శలు.. పరాచికాలు.. ఫోటోలకు ఫోజులు.
- రాజకీయ నాయకుల ఫోన్ కాల్ తో గైర్హాజరు
- హాజరు కాకపోయినా చర్యలు శూన్యం
- అంతా పోలీసు మాయ





**సమాజంలో రౌడీయిజం తగ్గించేందుకు ప్రతివారం రౌడీ షీటర్లకు నిర్వహించే పోలీస్ కౌన్సిలింగ్... పరస్పర పరామర్శలతో పాటు.. సరదా సరదా పంచ్ డైలాగులు వేసుకుని.. ఫోటోలకు ఫోజులు ఇవ్వడంతో సరిపెడుతున్నారు. బడా రౌడీల మెడలు వంచాల్సిన పోలీసు కౌన్సిలింగ్ కేవలం ఫోటోలతో సరిపెడుతున్నారు. సమాజంలో హత్యలు.. పంచాయతీలు.. బెదిరింపులు.. భూదందాలు.. చేస్తున్న ఒక్క రౌడీని కూడా కౌన్సిలింగ్ కు పిలిపించే పరిస్థితి కనిపించడం లేదు. అంతా ముసలి రౌడీలు.. బక్క రౌడీలు.. రౌడీయిజం మానేసిన పాత రౌడీలు.. పావలా, అర్థ కోసం చిన్నపిల్లలను బెదిరించే చిల్లర రౌడీలను.. ఆకు రౌడీలను పిలిపించి ఆదివారం పోలీస్ కౌన్సిలింగ్ అంటూ ఫోటోలు తీసుకుంటున్నారు. అసలు బడా రౌడీలు రాజకీయ అండదండలతో రాజ్యాలు ఏలుతున్నారు. వారిని కౌన్సిలింగ్ కు హాజరు పరిచే పరిస్థితి లేదా.... లేక అంతటి సాహసం మాకెందుకు అని ఊరుకుంటున్నారా.... అనే చర్చ ప్రారంభమైంది.**

**కర్నూలు, మే 21, ప్రభాతవార్త :** సమాజంలో శాంతిభద్రతలను నాశనం చేసి, ప్రజా జీవితాన్ని ఇబ్బందుల పాలు చేసే రౌడీయిజం అరికట్టాల్సిన పూర్తి బాధ్యత పోలీసు శాఖపై ఉంది. అందుకుగాను పాత నేరగాళ్లను, ఇతర ఇబ్బందికరమైన వ్యక్తులను గుర్తించి, వారిపై రౌడీషీట్లు, కేడీ సీట్లు తదితర రికార్డులు నమోదు చేస్తారు. తర్వాత సదరు సీట్లు ఉన్న వ్యక్తుల నడవడికపై నిఘా పెట్టి, వారు చిన్న తప్పు చేసిన వారిని పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. అందుకుగాను ప్రతి ఆదివారం ప్రతి పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లు కు కౌన్సిలింగ్ ఇస్తారు. సదరు రౌడీలపై నిఘా పెట్టిన క్రైమ్ పార్టీ పోలీసులు, ఇంటిలిజెన్స్ పోలీసులు తదితరులు రౌడీలు చేసే పనులను అధికారులకు తెలియజేయాలి. ఆ మేరకు కౌన్సిలింగ్ రోజు సదరు రౌడీలకు అధికారులు కౌన్సిలింగ్ చేయాలి. సాధారణ రౌడీలకైతే సాధారణ కౌన్సిలింగ్, కరడగట్టిన నేరగాళ్లకు పోలీస్ కౌన్సెలింగ్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా ప్రతి వారం నేరగాళ్ల నడవడికను గమనించి కంట్రోల్ చేస్తూ ఉంటే సమాజంలో నేరాల సంఖ్య గణనీయంగా తప్పుతుంది అని ఒక సిద్ధాంతం. ఆ మేరకు పోలీసు ఉన్నతాధికారులు సైతం వారం వారం కౌన్సిలింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలు ప్రస్తుతం అమలు అవుతున్న పరిస్థితి లేదు. మండల స్థాయి పోలీస్ స్టేషన్లో 10 నుంచి 30 రౌడీషీట్లు ఉంటాయని ఒక అంచనా. అదే విధంగా అర్బన్ పోలీస్ స్టేషన్ లలో 50 నుంచి 100కు మధ్య రౌడీషీట్లు ఉండొచ్చు. కొన్ని చోట్ల అంతకుమించి కూడా షీట్ల సంఖ్య ఉంటుంది. అందులో నేర ప్రవృత్తి మాని ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటున్న వారిని పోలీసులు వారి విచక్షణాధికారం మేరకు వదిలేయవచ్చు. కానీ ఇంకా నేరాలు చేస్తూ సమాజాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని మాత్రం ఖచ్చితంగా కౌన్సిలింగ్ కు పిలిపించాలి. కౌన్సిలింగ్ లో వారిని కంట్రోల్ చేయాలి. కానీ ఇక్కడ జరుగుతున్న కౌన్సిలింగ్ లు వేరే లెవెల్ లో ఉన్నాయి. ఉదాహరణకు ఒక అర్బన్ పోలీస్ స్టేషన్ లో 80 షీట్లు ఉంటే కౌన్సిలింగ్ కు మాత్రం పది నుంచి 20 మంది మాత్రమే హాజరవుతున్నారు. గైర్హాజరవుతున్న వారు నిబంధనల మేరకు కౌన్సిలింగ్కు రాలేమని ముందే అనుమతి తీసుకోవాలి. కానీ ఇక్కడ అనుమతులు లేవు. ముందస్తు సమాచారం కూడా లేదు. హాజరయ్యే వారి సంఖ్య తగ్గిపోయింది. ఇందులో మరికొన్ని విశేషాలు ఏమంటే... కొందరు రాజకీయ నాయకుల కనుసన్నల్లో ఉంటూ నాయకులతో పోలీసులకు ఫోన్ చేయిస్తారు. సదరు రౌడీషీటర్ కౌన్సిలింగ్ హాజరు కాలేదని చెప్పిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా...

• వివరాలు 2లో

## రెండవరోజు శ్రీశైలం రిజర్వయర్ పరిశీలన

**శ్రీశైలంప్రాజెక్టు,మే21,ప్రభాతవార్త**

శ్రీశైలం భహుళార్ధా సాదక ప్రాజెక్టు గా పెరుగాయించిన శ్రీశైలం రిజర్వయర్ను పుణే నుంచి వచ్చిన నిపుణులు(శాస్త్రవేత్తల)బృందం పరిశీలన రెండవ రోజు కోనసాగిది.ఈ పరిశీలనలో సి.డ్ల్యూ. పి.ఆర్.ఎస్ శాస్త్రవేత్తల బృదం హనుమంతప్ప, సంజయ్ బురేలే,మహావిర్సింగ్ బిస్ట్,డాక్టర్ నాయుడు,సునిల్ జె పిల్లే క్షేత్రస్థాయిలో జలాశయం వెనుక బాగం,ముందు బాగంలో పుట్టిలో ప్రయాణం చేసి డ్యాం స్థితిగతులను ఆధ్యయనం చేసారు.రిజర్వయర్కు పొంచి ఉన్న ప్రమాదంను గుర్తించేందుకు నిపుణులు సందర్శించడం జరుగుతుంది. అదే విదంగా శ్రీశైలం డ్యాం స్థితిగతులు, క్రస్ట్గేట్ల పరిశీలన,సీజన్లో డ్యాంకు చేయవలసిన మరమత్తు పనులు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో ఆధ్యయనం చేసారు.బృదం సభ్యుల పరిశీలన ఎటువంటి నివేదిక ఇవ్వనున్నదన్న విషయంపై ఉత్కంఠత నెలకొంది.శ్రీశైలం డ్యాం ప్లంజుపూల్లో పడిన గుంతకు సంబందించిన పనలు చెప్పట్టుతారా లేదా అన్నది నిగ్గుతెలటం లేదు.శ్రీశైలం డ్యాంకు సంబందించిన మరమత్తు పనులపై ప్రభుత్వాలు ఎరకంగా స్పదిస్తాయే వేచిచూడాల్సి ఉంది.



## అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి

**- జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**



**కర్నూలు హాస్పిటల్, మే 21, ప్రభాతవార్తః** యోగా అందరి జీవితాల్లో భాగం కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఇండోర్ స్టేడియంలో క్యాంపెయిన్కు శ్రీకారం చుడుతూ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజలు అధికారులు పాల్గొన్నారు. యోగా శిక్షకులచే యోగాసనాలు అభ్యాసం చేయించారు. జిల్లా కలెక్టర్, నగర మేయర్, జిల్లా ఎస్పీ ఇతర అధికారులు యోగాసనాలు చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 69వ సమావేశంలో 214 సెప్టెంబర్లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జూన్ 21వ తేది అంతర్జాతీయ దినోత్సవం జరపాల్సిందిగా ప్రతిపాదించారని ఈ ప్రతిపాదనకు 177 దేశాలు అమోదించడం జరిగిందన్నారు. 2015 సంవత్సరం నుండి ప్రతియేటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. యోగా వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై ఈరోజు నుంచి నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగా ప్రయోజనాలు పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈకార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. యోగేంద్ర క్యాంపెయిన్ ప్రారంభిస్తు ఈరోజు యోగేంద్రకార్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో కూడ ఈకార్య క్రమాన్ని విజయవంతం చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మే 21 నుండి 27 వరకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మే 28 నుంచి జూన్ 3 వరకు మాస్టర్ట్రైనర్లకు శిక్షణ, జూన్ 4 నుంచి 16 వరకు గ్రామ వార్డుస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మే 28వ తేది మండలస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలతో ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందని జూన్ 2న రంగోలి పోటీలు నిర్వహిస్తామన్నారు. జూన్ 18, 19 తేదిల్లో పాఠశాలల్లో కళాశాలలలో యూనివర్శిటిల్లో యోగాకు సంబంధించిన పాటల పోటీలు యోగా పెయింటింగ్ పోటీలు, యోగా వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని ఈనెల మొత్తం కార్యక్రమాలను ప్లాన్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 21వ తేది వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాల షెడ్యూల్ను ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నగర మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిఆర్వో వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందిప్కుమార్, డిఎంహెచ్ఓ శాంతికళ, ఆయుష్శాఖ డా.ప్రసాద్, యోగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అవినాష్, యోగా శిక్షకులు మునిస్వామి, విజయ్కుమార్, డా.ముంతాజ్ బేగం, గౌరి, జిల్లా అధికారులు, అభ్యాసకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో బహుళ ప్రయోజనాలు

**- యోగాంధ్రను ప్రారంభించిన కలెక్టరు**

**నంద్యాల, మే 21, ప్రభాతవార్త ప్రతినిధి**

యోగాతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఇండోర్స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినమాసోత్సవ ప్రారంభవేడుకను జిల్లా కలెక్టరు జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు, వివిధ యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రతిఒక్కరు యోగాను చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. యోగావల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిళ్లను దూరంచేయవచ్చునన్నారు. ప్రధానమంత్రి యునైటెడ్ జనరల్ అసెంబ్లీకి 2014లో ఇచ్చిన రెప్రజెంటేషన్ ఆధారంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకొంటున్నామనా న్నరు. ప్రపంచంలో సుమారు 170దేశాల్లో యోగా దిన ఒత్సవం నిర్వహిస్తున్నారంటే యోగా ప్రాధాన్యత ఏమిటో స్పష్టమవుతున్నదన్నారు. మే 21నుంచి జూన్ 21వరకు నెలరోజుల పాటు యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తునా న్నమన్నారు. ఇందులో భాగంగా మొదట వారంలో జిల్లా, మున్సిపల్, మండల, గ్రామస్థాయిలో యోగాలో తర్ఫీదు పొందిన వారిని రీసోర్స్ పర్సన్గా తీర్చిదిద్ది వారి ద్వారా ఈనెల 28వరకు వారంరోజుల పాటు మండల, గ్రామస్థాయిలో యోగాపై అవగాహన కల్పించి శిక్షణ ఇస్తారన్నారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు అంతర్జాతీయ యోగాంధ్ర-2025 ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. నెలరోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో ఆయుష్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్శాఖ సిబ్బంది సహాయ సహకారాలు అందజేయాలన్నారు. యోగసాధకులు కూడ యోగ గురువుల ద్వారా శిక్షణ పొందాలనా న్నరు. యోగాంధ్ర వెబ్సైట్లో అందరినీ నమోదు చేసేలా కృషిచేయాలని డిఆర్డిఏ, మెప్మా అధికారులను ఆదేశించారు. అలాగే సంబంధిత అధికారులకు మున్సిపల్ ఏరియాలు, మండలాలు కేటాయిస్తామన్నారు. ప్రతి వార్డు నుంచి ఇద్దరిని 4నుంచి5వార్డుల నుంచి ఇద్దరికి శిక్షణ ఇవ్వాలని అందుకు తగిన షెడ్యూలు ఇస్తామన్నారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పర్యాటక కేంద్రం దేవాలయాల వద్ద వెయ్యి మందితో యోగా చేయించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వయంసహాయకసంఘాల మహిళలు, మెప్మామహిళలను భాగస్వామ్యం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.యోగా ప్రారంభ వేడుక కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి జిల్లా యంత్రాగం తరపున కలెక్టరు ధన్యవాదాలు తెలిపారు. జాయింటు కలెక్టరు విష్ణుచరణ్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం ఒక వ్యాయామమే కాకుండ ప్రతి ఒక్కరు జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు.అందుకు రాష్ట్రప్రభుత్వం యోగ ఆంధ్ర 2025 కార్యకలాపాల్లో భాగంగా నెల రోజుల పాటు వివిధ కార్యక్రమాలను రూపొందించిందని ఆయన తెలిపారు. అనంతరం యోగా సాధకులు కార్యక్రమంలో పాల్గొన్న వారితో యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్జిల్లా అధికారి డా.యశోధర,డిఇఓ జనార్ధన్రెడ్డి, డ్వామాపిడి వెంకటసుబ్బయ్య, డిఎల్డిఓ రాజు,ఆయుష్ డాక్టర్లు, వివిధశాఖల అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా.. మినీ మహానాడు..!

- కర్నూలు పార్లమెంట్కు పరిశ్రమలు తీసుకువస్తాం
  : కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు..
- మీరు ఇక పత్తికొండ నుంచి గెలవలేరు
  : మాజీ మంత్రి కెఇ ప్రభాకర్
- పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధే మా లక్ష్యం
  : పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు..
- పార్టీకి నష్టం చేస్తే వారు జైలుకు వెళ్లక తప్పదు
  : కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి..





**వెల్దుర్తి,మే21,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని తెదేపా కార్యాలయంలో బుధవారం జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అధ్యక్షతన పత్తికొండ నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి,మాజీ మంత్రి కెఇ ప్రభాకర్,కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుతో పాటు పత్తికొండ నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.వారు వెల్దుర్తిలోని తెదేపా కార్యాలయానికి చేరుకోగానే వారిని సుబ్బరాయుడు సాదరంగా ఆహ్వానించారు.ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ కాంస్యవిగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పాకిస్తాన్తో జరిగిన యుద్ధంలో ప్రాణాలు అర్పించిన వీరజవాన్ మురళినాయక్,ఇటీవల మరణించిన తెదేపా నాయకులు,కార్యకర్తలకు 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

**- కర్నూలు పార్లమెంట్కు పరిశ్రమలు తీసుకువస్తాం బస్తిపాటి నాగరాజు..**

కర్నూలు పార్లమెంట్ కరువు ప్రాంతంగా ఉందని తాను పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు కలిసి సిఎం చంద్రబాబు నాయుడును కలిసి పరిశ్రమలు తీసుకువస్తామన్నారు. తమకు రైలుమార్గం సిద్ధంగా ఉందని ఖచ్చితంగా పరిశ్రమలు తీసుకువచ్చి అందరికి పని కల్పిస్తామన్నారు. ఎంపిటిసిగా ఉన్న తాను కర్నూలు ఎంపిగా అయ్యానంటే తెదేపా చలవే అన్నారు.తెదేపాలో ఆలస్యం కావచ్చు కాని ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు

**-మీరు ఇక గెలవలేరు - కెఇ ప్రభాకర్...**

మినీ మహానాడులో మాజీ మంత్రి కెఇ ప్రభాకర్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కుటుంబసభ్యులు కమీషన్లు పంచుకున్నారని ఆరోపించారు. పత్తికొండ నియోజకవర్గంలో ఇక వారు గెలవలేరన్నారు. ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే అది కెఇ కుటుంబంతోనే అన్నారు.పత్తికొండ గడ్డపై తానో తన కుటుంబంలో ఎవరైనా పోటీ చేస్తామన్నారు.

**- పత్తికొండ నియోజకవర్గ అభివృద్దే మా లక్ష్యం : ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు..**

పత్తికొండ నియోజకవర్గ అభివృద్దే మా లక్ష్యం అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు అన్నారు.కర్నూలు జిల్లాలో పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధిలో మొదటిస్థానంలో ఉన్నామన్నారు.400 మెగావాట్ల సోలార్ప్లాంట్,గ్రీన్కో ప్లాంట్,18 తూములు ఏర్పాటు చేస్తామన్నారు.నాడు గత ప్రభుత్వ పాలకులు మేము సచివాలయాలు కట్టుకున్నామని చెప్పారు.అవి ఎందుకు పనికిరాకుండా పోయాయన్నారు. పత్తికొండ నియోజకర్గంలోని ప్రతి గ్రామంలో తాము ఈ ఏడాది కాలంలోనే అభివృద్ధి పనులు చేశామన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వలో ప్రజలకు ఇచ్చిన హామీలైన సూపర్సిక్స్ పథకాలు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు.

**- పార్టీకి నష్టం చేసే వారు జైలుకు వెళ్లక తప్పదు : కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి..**

కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షునిగా నన్ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు ఇచ్చారన్నారు. పార్టీని గాఢిలో పెట్టేందుకు తాను వెనుకాడడన్నారు.ఎవరికి బాధ కలిగిన వదిలేది లేదన్నారు.పార్టీకి నష్టం చేస్తున్న నాయకులను పలకరించేందుకు సబ్జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఆ పరిస్థితి తెచ్చుకోవద్దన్నారు.రాబోవు సర్పంచ్, ఎంపిటిసి,జడ్పీటిసి ఎన్నికలలో అందరు కలిసిమెలిసి పార్టీ నాయకులను గెలిపించుకుంటే మన గ్రామాలన్నీ అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. అనంతరం పార్టీ నాయకులు తుగ్గలినాగేంద్ర,మాజీ జడ్పీ ఛైర్మెన్ బత్తినవెంకటరాముడు,పత్తికొండ నియోజకవర్గ నాయకులు సాంబశివారెడ్డి,క్రిష్ణగిరి మండల నాయకులు మర్రి శ్రీరాములు, ఆలంకొండ నబిసాహెబ్,వెల్దుర్తి మండల నాయకులు బోయినపల్లి నర్సింగ్ కాంతారెడ్డి,బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్గౌడ్, మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్రెడ్డి మినీ మహానాడు కార్యక్రమంలో మాట్లాడారు. బడుగుబలహీనవర్గాలకు న్యాయం జరిగేది తెదేపాలోనే అన్నారు.నాడు అభివృద్ధి జరిగిందంటే మాజీ డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి హాయంలోనే అన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి,మాజీ మంత్రి కెఇ ప్రభాకర్,కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,రాష్ట్ర నాయకులు తుగ్గలినాగేంద్ర,మాజీ జడ్పీ ఛైర్మెన్ బత్తినవెంకటరాముడు,పత్తికొండ నియోజకవర్గ నాయకులు సాంబశివారెడ్డి,క్రిష్ణగిరి మండల నాయకులు మర్రి శ్రీరాములు,ఆలంకొండ నబిసాహెబ్,వెల్దుర్తి మండల నాయకులు బోయినపల్లి నర్సింగ్ కాంతారెడ్డి,జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు చెర్లకొత్తూరు పుల్లయ్య,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్గౌడ్,సూదేపల్లి జయరాముడు, లక్ష్మీరెడ్డి, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు,బోగోలు సర్పంచ్ అమర్నాథగౌడ్,మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్రెడ్డి,రామళ్లకోట రామక్రిష్ణఆచారి,పుల్లగుమ్మి వెంకటేశ్వరరెడ్డి,సూదేపల్లి రామచంద్రుడు, రామచంద్రనాయుడు, మంగంపల్లి శ్రీనివాసులు,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్గౌడ్, బజారు, నాగరాజు, రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులకు నోచుకోని.. సచివాలయ విఆర్ఓలు

**నంద్యాల, మే 21, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కర్నూలు, నంద్యాలలో 150మంది విఆర్ఓల పదోన్నతుల అంశం ముందుకు సాగడం లేదు. సచివాలయ వ్యవస్థ ఏర్పడినపుడు ఉమ్మడి జిల్లాలో 499 మందిని గ్రేడ్-2విఆర్ఓలుగా నియమించారు, రెండేళ్ల తరావ్త పదోన్నతి ఇస్తామని 2023లో జిఓను విడుదల చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 150 గ్రేడ్-1 విఆర్ఓల పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికి గత ప్రభుత్వం పట్టించుకోలేదు. రాష్ట్రంలో తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చినా గ్రేడ్-2 విఆర్ఓలు ప్రస్తుత కలెక్టరు రంజిత్బాషాను కలిపి తమ పరిస్థితిని వివరించారు. జిఓ ప్రకారం అర్హుల జాబితాను సిద్దంచేయాలని గత సంవత్సరం అక్టోబరు 10న జల్లా కలెక్టరు ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుత ఏడాది జనవరి7న సీనియారిటీ జాబితా తయారుచేశారు. 150ఖాళీలను రోస్టర్ తయారుచేసి దాని ఆధారంగా అర్హులతో తుది జాబితాను మార్చి 25న ఒక వారం అనగా 3-04-25న అభ్యంతరాల గడువుతో సిద్ధం చేశారు. ఒక వారం అభ్యంతరాల వ్యవధి పూర్తయిన తర్వాత వారు ఏప్రిల్19వరకు ఆలస్యం చేసి ఏప్రిల్ 19న వచ్చిన ఎస్సి విభజన ఉత్తర్వులు సాకుగా చూపించి 30 ఏప్రిల్న సవరించబడిన తుదిజాబితాను ఒక వారం అభ్యంతరాల గడువుతో సిద్ధం చేసి విడుదల చేశారు. మేనాటికి ఒక వారం అభ్యంతరాల వ్యవధి పూర్తయిన ఇప్పటివరకు పదోన్నతులు కల్పించలేదు. కలెక్టరు ఈఫైల్ను ఆమోదించారని సమాచారం. కాని సంబంధిత అధికారులు ప్రొసిడీంగ్స్ ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నారు. వీరితో పాటు మొదలైన జనవరిలో జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్ పదోన్నతులు పూర్తయ్యాయి. శ్రీకాకుళం జిల్లా విఆర్ఓ గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1వరకు ప్రమోషన్లు కేవలం రెండునెలల్లోనే పూర్తయ్యాయి. కలెక్టర చొరవ తీసుకుని పదోన్నతులు ఇవ్వాల్సిందిగా పలువురు సచివాలయ విఆర్ఓలు కోరుతున్నారు.

# మందుబాబులను హడలెత్తిస్తున్న ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాష

**- బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై, మద్యంసేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ప్రత్యేక దృష్టి**
**- బహిరంగంగా మద్యం సేవించిన 90మందిపై కేసు నమోదు, 21 డ్రంక్ అండ డ్రైవ్ కేసులు నమోదు - రెండునెలల్లో 120 కేసులు నమోదు**





**ఆలూరు రూరల్, మే 21, ప్రభాతవార్త**
జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు అలాగే డిఎస్పి వెంకటరామయ్య, ఆలూరు సిఐ రవికుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు గత రెండునెలల నుంచి ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాష వాహనాలు తనిఖీ చేస్తూ మందుబాబులను హడలెత్తిస్తున్నారు. సాయంత్రం ఐదు గంటలు అయితే చాలు ఎస్ఐ మహబుబ్‌బాష తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపడుతూ బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, మద్యం సేవించి వాహనం నడిపితే జరిగే ప్రమాదాలు, పరిణామాలపై అవగాహన కల్పిస్తూ ప్రమాదాలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని అవగాహన కల్పిస్తున్నారు. మద్యం సేవించి పట్టుబడిన వారిలో మొదటసారి అయితే వారికి జరిమానా విధించి వదిలేస్తున్నారు. రెండవ సారి మద్యం సేవించి దొరికితే వాహనాలతో పాటు రిమాండుకు పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. డ్రంక్ డ్రైవ్‌కు సంబంధించి కుటుంబీకులను స్టేషన్‌కు పిలిపించి వారికి తెలిపి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నారు. మొత్తానికి ఆలూరులో సాయంత్రం 6గంటలైతే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించాలన్నా,మద్యం సేవించి వాహనాలు నడపాలన్న ఎస్ఐ మహబుబ్‌బాష చేపడుతున్న తనిఖీలతో ఆలూరులో మద్యం బాబులు బెంబేలెత్తిపోతున్నారు. మద్యం సేవించిన వారి కోసం ఎవరు సిఫారసు చేసినా విననని ఖరాకండీగా చెబుతున్నారు. ఇది మద్యం ప్రియులకు మింగుడుపడటం లేదు. తాను ఎవరు చెప్పినా వినని సిఫారసులతో ఫలితం ఉండదని ఖచ్చితంగా మార్పురావాలని మద్య ం ప్రియులకు వ్యక్తిగతంగా తెలియజేస్తున్నారు. రెకమెండేషన్లను పట్టించుకోకుండ తనదైన శైలిలో కౌన్సెలింగ్ ఇస్తుండంతో ఎస్ఐ తీరుపై మద్యం ప్రియుల కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రౌడీల కౌన్సిలింగ్.. కహాని..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మరికొందరు ఇతర మార్గాలలో పోలీసు అధికారులను ప్రసన్నం చేసుకోవడంతో కౌన్సిలింగ్ కు ఎగనామం పెడుతున్నారు. కానీ వారిని ఏమి అనే పరిస్థితి లేదు. ఇంకా చెప్పాలంటే కొందరు రౌడీషీటర్లను కౌన్సిలింగ్ కు పిలిచే ధైర్యం కూడా తక్కువే అని చెప్పవచ్చు. అందుకు కారణం రౌడీషీటర్లలో కొందరు నియోజకవర్గస్థాయి రాజకీయ నాయకులు కూడా ఉన్నారు. వారు ఆ స్థాయికి రాకముందు చేసిన నేరాల మేరకు వారిపై రౌడీషీట్లు ఓపెన్ అయ్యాయి. ప్రస్తుతం వారు బడా నాయకులుగా చెలామణి అవుతున్నారు. అలాంటి వారిని కౌన్సిలింగ్ పిలిపించే పరిస్థితి ఉందా అనే ప్రశ్నకు సమాధానం లేదు. తర్వాత క్రమంలో రౌడీయిజం చేస్తూ నాయకుల అండతో కోట్లకు పడగలెత్తి సమాజంలో పెద్దమనుషులుగా చలామణి అవుతూ పంచాయతీలు చేస్తున్న రౌడీలను కూడా స్టేషన్లకు పిలిపించే పరిస్థితి లేదు. అందుకు కారణం వారు ఆయా పోలీస్ స్టేషన్లో సివిల్ పంచాయతీలు చేయించుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. చివరకు కౌన్సెలింగ్ కు హాజరైన చోట రౌడీలు ఆకు రౌడీలు చిల్లర రౌడీలకైనా కౌన్సెలింగ్ నిబంధనల మేరకు ఇస్తున్నారా అంటే అది లేదనే చెప్పవచ్చు. స్టేషన్లకు వచ్చాక ఎలా ఉన్నారంటూ పరామర్శించుకోవడం, కొద్దిసేపు అచ్చట ముచ్చట చెప్పుకోవడం, ఆ తర్వాత ఫోటోలు తీసుకోవడం... కలిపి అరగంట నుంచి గంట వ్యవధిలో కౌన్సిలింగ్ ను మమ అనిపిస్తారు. ఇలాంటి కౌన్సిలింగ్ వలన ఏమాత్రం ఉపయోగం లేదని మాజీ పోలీసు అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. రౌడీలకు ఇచ్చే కౌన్సెలింగ్ వారిని సక్రమమైన మార్గంలో ఉంచుతూ.. శాంతి భద్రతలను కాపాడే విధంగా ఉండాలని చెప్తున్నారు. కౌన్సిలింగ్ కు హాజరు కాకపోతే తీసుకువచ్చి స్టేషన్లో ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అంతేగాక ముఖ్యంగా సదరు రౌడీషీటర్ల నడవడికపై నిఘా పెట్టి వారి పనులను బట్టి ప్రతివారం వారిలో చట్టం పట్ల భయం కలిగేలా కౌన్సిలింగ్ ఇవ్వాలని రిటైర్డ్ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి టైంపాస్ కౌన్సిలింగ్ లతో పోలీసులు, చట్టం పట్ల ఉన్న భయం కాస్త తగ్గిపోయి మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందంటున్నారు. ఇలాంటి పరిస్థితులలో రౌడీషీటర్ల కు కౌన్సిలింగ్ చేస్తున్నామని పోలీస్ శాఖ ప్రతి వారం మీడియాకు ఫోటోలు సమాచారం పంపిస్తోంది. వాస్తవంగా కౌన్సిలింగ్ లో ఉన్న లొసుగులు సరిచేసి సరైన కౌన్సిలింగ్ నిర్వహించి సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

## వైయస్సార్ పార్టీలో.. రాష్ట్ర వ్యాప్తంగా 2వ వార్డ్ కౌన్సిలర్

**మారువతుల విజయ్ కుమారకు ప్రత్యేక గుర్తింపు**
**రాష్ట్ర మున్సిపల్ విభాగం సెక్రెటరీగా అవకాశం**
**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కి ప్రత్యేక అభినందనలు**



**ఆత్మకూరు 21 ప్రభాతవార్త :** వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ విభాగం సెక్రెటరీగా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో 2 వ వార్డ్ కౌన్సిలర్ మారు బోతుల విజయ్ కుమార్ కు ప్రత్యేక రాజకీయ గుర్తింపు రావడంపై వైస్ చైర్మన్లు మున్సిపల్ వార్డు కౌన్సిలర్ పూలమాలలతో శాలువలతో బుధవారం పట్టణంలోని మారుబోతుల విజయ్ కుమార్ నివాసంలో ఘన సన్మానం చేశారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో 2 వార్డు కౌన్సిలర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. వైసీపీ పార్టీలో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయంగా గుర్తింపు వచ్చిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు నాపై నమ్మకం ఉంచి కమిటీలో వ్యాప్తంగా మున్సిపాలిటీ విభాగంలో అవకాశం కల్పించిన వైసిపి పెద్దలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మూల రాజగోపాల్ వార్డు కౌన్సిలర్లు రంగస్వామి పాణ్యం పార్వతి పువ్వాడి భాస్కర్ పాన్ భాష డీలర్ రమణ లాలు కరిముల్లా వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు మహిళ మృతి

**బనగానపల్లె, మే 21,ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామం వద్ద ప్రమాదశాత్తు బైక్‌పై నుండి కిందపడి మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన బోయ మహాలక్ష్మీ (25) కొత్తపేట గ్రామం వద్ద ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి జారీపడి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసునమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు బనగానపల్లె పోలీసులు తెలిపారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి రూ.5 వేలు విరాళం



**బనగానపల్లె, మే 21, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో వున్న వడ్డేపేట కాలనీలో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి మిదుతూరు మండలందేవనూరు గ్రామ వాస్తవ్యులు వడ్డె పెద్ద యల్లయ్య కుమారుడు మార్ల రాజు రూ.5 వేలు బుధవారం విరాళంగా ఇవ్వడం జరిగింది. వీరికి వీరి కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని వడ్డెర సంఘం సభ్యులు కోరుకున్నారు. ఈకార్య క్రమంలో వడ్డెర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో బైక్ దొంగతనం కేసు నమోదు

**కొలిమిగుండ్ల, మే 21,ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామానికి చెందిన వంకదార చంద్రశేఖర్ అనే వ్యక్తి తన ఇంటి వద్దమోటార్ సైకిల్ పెట్టుకొని ఉండగా ఏపీ39ఎస్‌హెచ్4289 అనే బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కొలిమిగుండ్ల ఎస్ఐ గోపాల్ కేసు నమోదుచేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,మే21,ప్రభాతవార్త**



లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సా క్షి గణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం,శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## పదోన్నతి పొందిన మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



**ఆదోనిలీగల్, మే21, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.కృష్ణ గ్రేడ్-1 కమిషనర్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు బుధవారం ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు తదితరులు మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించారు. శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ పదోన్నతి పొంది తిరిగి ఆదోని మున్సిపల్ కార్యాలయంలోనే కొనసాగడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఆదోని మున్సిపాలిటీ అభివృద్ధికి మున్సిపల్ కమిషనర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు దేవిశెట్టి ప్రకాష్, ధణాపురం శేషన్న, కత్తి హనుమంతరావు, రిటైర్డ్ తహసీల్దార్ షేక్షావలి, గౌరవ సలహాదారుడు వీరభద్ర, పట్టణ ఉపాధ్యక్షులు ఎం.రామకృష్ణ, రాందాసు, మల్లేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్సిలో స్టేట్ ర్యాంక్ సాధించిన లాస్యకు ఘన సన్మానం

**పత్తికొండ,మే 21,ప్రభాతవార్త:**



ఇటీవలే విడుదల అయిన సిబిఎస్సి పదవ తరగతి ఫలితాలలో పత్తికొండ పట్టణానికి చెందిన టీచర్ చంద్రశేఖర్‌రెడ్డి దంపతుల కుమార్తె అయిన చిరంజీవి లాస్యకు 500 మార్కులకుగాను 496 మార్కులు సాధించి స్టేట్‌ఫస్ట్ ర్యాంకును సాధించి ఆల్ ఇండియాలో థర్డ్ రా ్యంకును కైవసం చేసుకుంది. లాస్య పత్తికొండ కీర్తిని దేశమంతా చాటినందుకు ఆమెను మండల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు లాస్య ఇంటికి వెళ్ళి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమోంటోన్ అందజేసి భినంధిచారు. అలాగే మరిన్ని ర్యాంకులు సాధించాలని ఆకాక్షింస్తూ ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలర్స్ సత్యనారాయణ, నారాయణ, మండల అధ్యక్ష కార్యదర్శిలు బలరాం,చద్రశేఖర్, కోశాధికారి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## బేరా పరీక్షతో పేషెంట్లకు వినికిడి లోపాన్ని గుర్తించి సమస్య తీవ్రతను బట్టి సర్జరీలు



**కర్నూలు హాస్పిటల్, మే 21, ప్రభాతవార్త:** బేరా పరీక్ష ద్వారా పేషెంట్లకు వినికిడి లోపాన్ని గుర్తించి సమస్య తీవ్రత అధారంగా సర్జరీలు నిర్వహిస్తారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఈఎన్‌టి విభాగంలో వినికిడి లోపాలను గుర్ ్తించే పరికరాలను సౌండ్ ప్రూఫ్ బేరా పరీక్ష గదికి అన్ని మరమ్మతు ్తలు పూర్తిచేసి ప్రారంభించడం జరిగిందనా ్నరు. ఆసుపత్రిలో బేరా టెస్టు ద్వారా సదరం కేసులు, మరియు వినికిడి లోపం, శ్రవణ నాడి రుగ్మతలు మరియు వినికిడిని ప్రభావితం చేసే ఇతర నాడి సంబంధిత పరిస్థితులను నిర్ధారించడంలో సహాయపడుతుందన్నారు. సదరం సర్టిఫికెట్లు, వైకల్య ధృవపత్రాలు ఖచ్చితత్వం మరియు సమగ్రతను నిర్ధారించడంలో సహాయపడతుందన్నారు. ఈకార్యక్రమానికి సిఎస్ఆర్‌ఎంఒ డా.వెంకటేశ్వర్‌రావు, ఈఎన్టిహెచ్ఒడి డా.వీర కుమార్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివ బాలనగాంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులు, కంపెనీల మద్య చర్చలు

**నంద్యాల హాస ్పటల్,మే 21,ప్రభాతవార్త:**



పొగాకు రైతులు మరియు కంపెనీలతో జిల్లా కలెక్టర్ సహాకారంతో డి.ఏ.ఓ.చర్చలు నిర్వహించారు. కొనుగోలుకు ఒప్పుకున్న పొగాకు కంపెనీలు జూన్ 10వ తేదీలోపు కొనుగోలు పూర్తి చేయాలని డిఏఒ తెలిపారు. నంద్యాల వ్యాప్తంగా పొగాకు వేసినటు వంటి రైతుల పొగాకును కంపెనీలు సకాలంలో కొనుగోలు చేయక పోవడంతో ఈ నెల 12వ తేదీ నుండి ఆంధోళన చేస్తున్న ఫలితంగా బుధవారం జిల్లా కలెక్టర్ సహాకారంతో జిలా వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసుల సమక్షంఒ రైతులతో రెడు సార్లు చర్చలు జరిపారు. చర్చల్లో అలయన్స్‌వన్ జిపిఐ, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయన్స్ కంపెనీ జెడ్.ఎం.బసవరాజు డిఏఒతో ఫోన్‌లో మాట్లాడి వారి ప్రతినిధులైన వలి,మనోహార్‌లను చర్చలకు వచ్చారు. ఈ సంధర్భంగా ఏపి రైతు సంఘం జిల్ల కార్యదర్శి రాజశేఖర్, జిల్లా సహాయ కార్యాదరి ్శ రామచంద్రుడు, వివిధ మండలాల రైతు ప్రతినిధులు చర్చలు జరిపి రేపటి నుండే జిల్లాలో పొగాకు కొనుగోలు ప్రారంభిచాలని, కింటా్‌ల్ రూ.18వేలకు కొనుగోలు చేయాలనిఇ, నాణ్యత పేరుతో రేటులో కోత విధించరాదని తెలిపారు. కొనుగోలు కేంద్రాన్ని నంద్యా ్యలలోనే ఏర్పాటు చేయాలని, రవాణా చార్జీలు ఇవ్వాలని, వర్షాకాలం ప్రారంభమై నందు వల్ల పొగాకు భంగం కాకుడా వెటనే కొనుగోలు ప్రారంభిచాలని వారు డిమాండ్ చేశారు.

## కురువలకు పదవులు కేటాయించాలి

**- మదాసి.. మదారి కురువసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంమోహన్**



**ఆలూరు రూరల్, మే 21, ప్రభాతవార్త**
ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మదాసి మదారి కురువ సంఘం నాయకుల ఆత్మీయసమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంమోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల కమిటీలను, మండల కన్వీనర్ పదవులకు సరైన వారి కోసం ఎంపికచేసేందుకు టిడిపి నియామకాలకు కసరత్తు మొదలు పెట్టిందని సమాచారమనా ్నరు. ఇందులో భాగంగా ఆలూరు నియోజకవర్గంలో అత్యధిక కురువ ఓటరు జనాభా ఆలూరు, హాలహర్వి, హోళగుంద, ఆస్పరి మండలాల్లో ఉందన్నారు. కురువ సామాజిక వర్గం అత్యధిక ఓటర్లు టిడిపిలో ఉన్నారన్నారు. ఏళ్లతరబడి పార్టీకి సేవచేస్తూ ఎలాంటి పదవులు నోచుకోక పార్టీకి సేవచేస్తున్నారన్నారు. వారిని ఇంచార్జి వీరభద్రగౌడ్ గుర్తించి కురువలు అధికంగా ఉన్న మండలాల్లో టిడిపి కన్వీనర్ పదవులు కేటాయించి పార్టీలో సముచితస్థానం కల్పించాలని కోరారు. ఇప్పటికే వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆలూరు మండల కన్వీనర్‌గా, జిల్లాఉపాధ్యక్షురాలిగా కురువ సామాజికవర్గానికి చెందిన వారిని నియమించారన్నారు. అలాగే హోళగుంద మండలాల జెడ్‌పిటిసిలు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవి కూడ కురువసామాజిక వర్గానికి కేటాయించిందన్నారు. ఇప్పటికే వైకాపా నాయకులు కురువలకు వైకాపాలోనే సముచితస్థానం కల్పిస్తున్నారన్నారు. టిడిపి వారు కురువలకు అన్యాయం చేస్తున్నారన్నారు. విమర్శలకు తావులేకుండ ఖచ్చితంగా టిడిపిలో కురువలకు సముచితస్థానం కలి ్పంచి మూడు మండలాల కన్వీనర్ పదవులు ఖచ్చితంగా కేటాయించాలని కోరారు. టిడిపి అధిష్టానం, ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ న్యాయం చేస్తారని అపారమైన నమ్మకముందని రాంమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు రంగన్న, కన్వీనర్ కొడికెరాజు, సంఘం తాలుకా ప్రధాన కార్యదర్శి మల్లయ్య, బజారప్ప, శేషప్ప, సుధాకర , సర్దార్, హనుమప్ప, చంద్ర, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో అభివృద్ధి సాధ్యం

**650 లక్షల అంచనాల ప్రతిపాదనలు నిధులు వచ్చిన వెంటనే పనులు చేపడతాం**
**జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు మీనాక్షి నాయుడు**





**చిప్పగిరి, మే,21, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలంలోని ఏరూరు రోడ్డు మరమ్మతుల నిర్మాణాలకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం, నిధులు వచ్చిన వెంటనే సంబంధిత అధికారులు కొక్కర చెడు నుండి మద్దికిర వరకు తారు రోడ్డు మరమ్మత్తు నిర్మాణాలు చేపడతామని జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు, టిడిపి సీనియర్ నాయకుడు ఏరూరు మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. బుధవారం ప్రభాతవార్తతో ఏరూరు మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని, మంత్రి నారా లోకేష్ ని, రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నీ కలిసి కొక్కర చేడు నుండి మద్దికేర వరకు తారు రోడ్డు చాలా అధ్వానంగా ఉందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు మీనాక్షి వివరించారు. దీంతో స్పందించిన సంబంధిత అధికారులు కొక్కర చేడు నుండి మద్దికేర వరకు తారు రోడ్డు మరమ్మతుల అంచనా నిర్మాణాల కోసం 650 లక్షలు నిధులు మంజూరుకు ప్రభుత్వానికి నివేదికలో అధికారులు ఇచ్చారన్నారు. దీంతో నిధులు రాగానే అధికారులు పనులు చేస్తారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని కొనియాడారు. ఇప్పటికే గ్రామాల్లో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టి ప్రజల అవసరాలను తీర్చినట్లు తెలిపారు. మునుముందుకు మరిన్ని అభివృద్ధి పనులు చేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మరో 10 సంవత్సరాల పాటు కొనసాగుటకు శాశ్వతమైన పరిష్కారం ఉండే విధంగా పనులు చేసి ప్రజలకు ఆకర్షితులైతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మసీదులు మార్గదర్శకకేంద్రాలుగా మారాలి

**- రాష్ట్రమంత్రి ఎన్‌ఎండి.ఫరూక్**



**నంద్యాల, మే 21, ప్రభాతవర్త ప్రతినిధి**
మసీదులు స్ఫూర్తిదాయకమైన మార్గదర్శక కే ంద్రాలుగా ఎదగాలని రాష్ట్రన్యాయ,మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్ అన్నారు. నంద్యాల పట్టణంలోని చౌక్‌మసీదు అధ్యక్షులుగా మనియార్ అర్షద్ అహ్మద్, కార్యదర్శిగా డిఎస్.జాఫర్, లతీఫియా మస్జీద్, అధ్యక్షులుగా డిఎస్.జాహెద్ హుస్సేన్, కార్యదర్శిగా ఎస్ఐ అడ్వకేట్ ఖలీల్ ఎన్నిక కాగా మంత్రి నియామకపత్రాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌ఎండి.ఫరూక్ మాట్లాడుతూ మసీదులు కేవలం ఆధ్యాత్మికేంద్రాలే కాక, సామాజిక ఏకతా, సేవాస్ఫూర్తికి ప్రతీకలుగా నిలవాలన్నారు. నూతనంగా ఏర్పడ్డ కమిటీ ద్వారా చౌక్ మస్జీద్, లతీఫియా మస్జీద్‌ల నందు ప్రజల కొరకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం మైనార్టీల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామన్నారు. మతపరమైన, విద్యాఆర్థికరంగాల్లో పురోగతికి పూర్తిమద్దతును అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ

**హోలహర్వి, మే21, ప్రభాతవార్త;**
మండలంలోని ఆయా గ్రామాల సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు బుధవారం ఎంపీడీఓ వరలక్ష్మి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధులు పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల మండలంలోని గూళ్యం, బాపురం, సిద్ధాపురం, కొక్కరచేడు గ్రామాల సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్వహించే సర్వేలో టార్గెట్ చేయకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తుండడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. సచివాలయంలో ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు.

## రైతుశ్రేయస్సే ధ్యేయంగా పోరాడిన కొల్లినాగేశ్వరరావు

**కల్లూరు, మే 21, ప్రభాతవార్త**



కర్నూలులోని సిఆర్‌భవన్‌లో బుధవారం ఎఐకెఎస్ నాయకులు కొల్లినాగేశ్వరరావు 5వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు అధ్య క్షతన వహించారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి ఎస్.మునెప్పలు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లి నాగేశ్వరరావు ఎఐఎస్ఎఫ్ నాయకులుగా, కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగా, ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షులుగా పనిచేశారన్నారు. రైతుల పక్షాన నిరంతరం పోరాడారన్నారు. బిటి పత్తివిత్తనాలు తగ్గించాలని సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసి రైతులకు కోట్లాది రూపాయలను ఆదా చేసిన అంశాన్ని గుర్తు చేశారు. గోదావరి జలాల మళ్లింపు, రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని పోరాటం చేశారన్నారు. డా.స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలని పదేపదే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారన్నారు. నాణ్యతలేని కాలం చెల్లిన విత్తనాలు అమ్మి విత్తన వ్యాపారస్తులు రైతులను మోసం చేస్తున్నారని అనేక ఉద్యమాలు చేశారన్నారు. రాష్ట్రంలో కరువు వచ్చిన, అధిక వర్షాలతో రైతులు నష్టపోయినా మొట్టమొదట నష్టపోయేది రైతులేనని రైతులను కాపాడి దేశసంపదను సృష్టించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. వ్యవసాయంపై శాస్త్రీయబద్దమైన పరిజ్ఞానం కలిగిన నాగేశ్వరరావు ఒక నిఘంటువుగా ఉన్నారన్నారు. కౌలు రైతులకు గుర్తింపుకార్డులు, పంటరుణాలు ఇవ్వాలని, పంటలు నష్టపోయిన సందర్భంలో నష్టపరిహారం కౌలురైతులకు ఇవ్వాలని డిమాండు చేసిన మహావ్యక్తి అన్నారు. రాయసీమకు కరువు వచ్చినపుడు పర్యటించి శాశ్వతకరువునివారణకు సీమలోనే ప్రాజెక్టు ఏర్పాటుచేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కర్నూలు నగర సహాయకార్యదర్శి సి.మహేష్, రాముడు, ముజఫర్‌నగర్‌శాఖ నాయకురాలు రబియా, షరీఫ్‌నగర్‌శాఖ రాముడు, మాధవి, బద్రి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధికి కృషి చేయండి

**- మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి - మాజీ ఎమ్మెల్యేను కలిసిన ఉప సర్పంచ్**



**మద్దికెర, మే21, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ కవిరెడ్డి కృష్ణ బుధవారంనాడు వైసీపీ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని కలిశారు. పదవులు పెరిగే కొద్దీ ప్రజలపై ప్రేమ పెంచుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మల్లికార్జునయాదవ్, బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రకి తరలిరండి



**బేతంచెర్ల, మే 21, ప్రభాతవార్త:** మన ఊరు మనగుడి యాత్ర ఆధ ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం జరిగే హనుమాన్ శోభాయాత్రకు హిందు బంధువులందరు తరలిరావాలని మన ఊరు మన గుడి ప్రతినిధులు బుధవారం పిలుపునిచా ్చరు. స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ మధ్యాహ్నం 2.30 గంటల నుండి పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని హిందు బంధువులందరు ఇందులో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు. శోభాయాత్రలో స్వామివారి ఆశీస్సులను అందజేసే విధంగా కర్నాటక రాష్ట్రం చిక్‌బల్లాపూర్‌కు చెందిన భజరంగి కళాకారుల బృందంచే వేషధారణ ప్రదర్శనలు ఉంటాయని వారు తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే21,ప్రభాతవార్త**
లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి.ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు.ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి,దుర్భిక్షనివారణ,భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి.ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,పలురకాల ఫలోదకాలతోనూ,గంధోదకం, భస్మోదకం,పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్దజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

# సింగిల్ డెస్క్‌పోర్టల్ దరఖాస్తులకు అనుమతులు మంజూరుచేయండి

– ప్రోత్సాహకాల క్రింద 37క్లెయిమ్స్‌కు రూ.2.11కోట్లు విడుదల

– జిల్లా కలెక్టరు రాజకుమారిగణియా

**నంద్యాల, మే 21, ప్రభాతవార్త ప్రతినిధి:** సూక్ష్మపరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిలా పారిశ్రామిక, ఎగుమతి ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టరు నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమలశాఖ జీఎం జవహర్‌బాబు, ఎల్‌డిఎం రవీందర్‌కుమార్, నంది మిల్క్ మేనేజింగ్ డైరెక్టర్ రామలింగారెడ్డి, ఎస్‌సిఎస్‌టి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పారి శ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సింగిల్ డెస్క్‌పోర్టులో వచ్చే దరఖాస్తులకు నిర్ణీత వ్యవది లోగా అనుమతులు మంజూరుచేసేందుకు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సింగిల్ డెస్క్‌పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 124 దరఖాస్తులురాగా అందులో 103 దరఖాస్తులను ఆమోదించామన్నారు. పెండింగ్‌లో ఉన్న 21 దరఖాస్తులకు ఆమోదం తెలిపేందుకు అవసరమైన పత్రాలను పొంది అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్‌ను కలెక్టరు ఆదేశించారు. పరిశ్రమలకు అంజేసే ప్రోత్సాహకాలకు సంబంధించి పెట్టుబడి సబ్సిడీ క్రింద 11క్లెయిమ్స్‌కు రూ.1.15కోట్లు, పవర్‌టారిఫ్ క్రింద 10క్లెయిమ్స్‌కు రూ.16.48లక్షలు, వడ్డీ సబ్సిడీ క్రింద 14క్లెయిమ్స్‌కు రూ. 79.54లక్షలు మొత్తంగా 37క్లెయిమ్స్‌కు రూ.2.11కోట్లు విడుదల చేశామని కలెక్టరు తెలిపారు. పిఎం విశ్వకర్మకు సంబంధించి 66 దరఖాస్తుల లోటుపాట్లను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పరిశ్రమల్లో ఉన్న సిబ్బందికి ఏదైనా ప్రమాదం జరిగితే భయపడకుండ ధైర్యంగా ఎదుర్కొనేలా సిబ్బందికి అవగాహన కల్పించాలని కలెక్టరు సూచించారు.



ఎస్‌సి, ఎస్‌టి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు రాజ మహేంద్రనాథ్ మాట్లాడుతూ విశ్వకర్మ పథకంపై శిక్షణ పొంది నలభ్యర్థులకు సివిల్ ఆధారితంగా కాకుండ రుణాలు మంజూరు చేయాలని కలెక్టరును కోరారు. ప్రత్యేకించి ఎస్‌సి, ఎస్‌టి ఔత్సాహిక పారి శ్రామికవేత్తలకు బ్యాంకుల నుంచి సంపూర్ణ సహకారం అందిం చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మంచి ఆలోచనలేమన జీవితం

– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



**పగిడ్యాల, మే 21,ప్రభాతవార్త:** మంచి ఆలోచనలే మన జీవితమనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం వేసవి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ మంచి ఆలోచనలే మన జీవితానికి మంచిదన్నారు. మంచి ఆలోచనలు రావాలంటే మంచి పుస్తకాలు చదవాలనీ, మంచి పుస్తకాలు చదవాలంటే గ్రంథాలయానికి రావాలన్నారు. " తెనాలి రామకృష్ణ" హస్యకథలలో " నల్లకుక్క తెల్లఆవు "అనే కథను విద్యార్థులచేత చదివించి భావమును గ్రంథాలయ అధికారిణి వివరించారు. విద్యార్థులు క్యారమ్స్, వైకుంతపాళి, క్రికెట్ ఆటలు ఆడుకున్నారు. విద్యార్థులకు బిస్కెట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## కమిషన్ మర్చంట్లకు రూ.1.80 కోట్లు ఎగనామం పెట్టిన ఉల్లి కొనుగోలుదారుడు

**కర్నూలు అర్బన్, మే 21,ప్రభాతవార్త:** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఉల్లి కొనుగోలుదారుడు భారీ మోసానికి తెరలేపిన విషయం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్లితే కర్నూలు కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ వారి నుండి ఉల్లిపాయలు కొనుగోలుచేసి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నది అనియన్ ప్రొప్రైటర్ బి వెంకటరాముడు గత డిసెంబరు నెల నుండి కమిషన్ మర్చంట్ల దగ్గర ఉల్లి కొనుగోలు చేసి వారికి దాదాపుగా ఒక కోటి 80 లక్షల రూపాయలకు పైగా డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టారని కమిషన్ మర్చెంట్ అసోసియేషన్ వారు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు పిజిఆర్‌ఎస్‌లో అర్జీ ఇచ్చినట్లు యూనియన్ సెక్రెటరీ కట్టా శేఖర్ తెలిపారు. రైతుల నుండి ఈనం పద్ధతిలో ఉల్లి కొనుగోలు చేసి రైతులకు వెంటనే మేం డబ్బులు చెల్లించి ఆ ఉల్లి లైసెన్స్‌దారుడైన నంది అనియన్ ప్రొప్రైటర్ బి వెంకటరాముడు అమ్ముతున్నామని అయితే దాదాపు 6 నెలల నుండి వీరి ద్వారా సరుకు తీసుకొని ఇతర రాష్ట్రాలకు వెంకటరాముడు పంపించేవారు. వీరికి డబ్బులు ఇవ్వకుండా వ్యాపారం చేసేవారని బాధితులు తెలిపారు. చాల సందర్భాల్లో వెంకటరాముడిని పిలిపించి మాట్లాడినా చెక్కు రావాలి, డబ్బురావాలని చెప్పడం జరిగిందని ఒకవేళ రూ.50 లక్షల వరకు నష్టం వచ్చిన మిగతా కోటి 30 లక్షల రూపాయలు ఇవ్వమని అడుక్కున్నా కూడ ఇవ్వకపోగా అప్పుడు ఇప్పుడు అని మమ్ములను తిప్పుతున్నాడని ఇంకా అతని మాటలు నమ్మలేక 50 మంది బాధితులు ఎస్పీకి ఫోర్త్ టౌన్ సిఐ మధుసూధన్ గౌడ్‌కు అర్జీ ఇచ్చి తమ గోడును తెలిపి చీటింగ్ కేసు కింద అతనిని అరెస్టుచేసి మా డబ్బులు మాకు ఇప్పించాల్సిందిగా కర్నూలు కమిషన్ మర్చెంట్స్ అసోసియేషన్ నాయకులు మొరపెట్టుకున్నారు.

## మృతిచెందిన కుటుంబానికి ఆర్థికసాయం

**మంత్రాలయం, మే 21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన హరిజన హనుమంతప్ప మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎంఎల్‌ఏ వై.బాల నాగిరెడ్డి మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకోవాలని వైసిపి నాయకులనుఆదేశించారు. ఎంఎల్‌ఏ ఆదేశాల మేరకు వైసిపి నాయ కులు రోగప్ప,ఎంకోబ చేతులమీదుగా మృతిచెందిన కుటుంబ సభ్యులకు అంత్యక్రియలనిమిత్తం రూ.10,000 ఆర్థికసాయం అందజేశారు. మృతిచెందిన కుటుంబానికి ఎంఎల్‌ఏ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొజ్జప్ప,మేకల నారాయణ, నాగేష్, నర సిరెడ్డి,ఈరన్నగౌడు తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు రూ.15,000 సాయం:అదేవిధంగా గ్రామానికి చెందిన టిడిపి నాయకులు హనుమంతప్ప కుటుంబ సభ్యులకు రూ.15,000 ఆర్థికసాయం చేశారు. టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు పోలిశివ,పోలి వీరేష్‌లు రూ.10,000 సాయం చేయగా అడ్వకేట్ విజయ్‌కుమార్,జనసేన నాయకులు యేసేపులు రూ.5000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండ్రాళ్ళ నరసింహులు,కొమ్ము బాలరాజు, బంగారప్ప,కడతట్ల తిమ్మప్ప,సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకటరాముడు,బొజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.



## రాయితీతో పచ్చిరొట్టె ఎరువుగా జీలుగ విత్తనాలు మంజూరు

**కోవెలకుంట్ల, మే 21,ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ అరంభము అవుతున్న దృశ్య రైతులకు పచ్చిరొట్టెఎరువుగా జీలుగ విత్తనాలు రాయితీతో ప్రభుత్వం అందచేయడము జరుగుతుందని ఎఓ నిరంజన్ చెప్పారు. 2025-2026 సంవత్సరమునకు గాను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వరి సాగు కోసం పచ్చిరొట్టె ఎరువుగా జీలుగు విత్తనాలు రాయితీతో ఇవ్వడానికి సిద్ధంగ ఉందని చెప్పారు. అందులో బాగంగా 50శాతము రాయితీతో కేజి 61.50పైసలతో ఎకరాకి 10కేజిల ప్రకారము గరిష్టంగా ఐదు ఎకరాలకు 50 కేజిలు ఇవ్వడము జరుగుతుందని చెప్పారు. కావున వరి సాగు చేసే రైతులుతప్పని సరిగా జీలుగ విత్తనాలను కొనుగోలు చేసి పచ్చిరొట్టెఎరువుగా సాగుచేసి భూమిని సారవంతము చేపుకోవాలని చెప్పారు.

## నాటుసారాపై విస్తృత దాడులు

**కర్నూలు హాస్పిటల్,మే 21, ప్రభాతవార్త:** నాటుసారాపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నట్లు కర్నూలు ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె చంద్రహాస్ తెలిపారు. కాల్వ గ్రామంలో వెహికల్ చెక్ నిర్వహి స్తుండగా గుడుంబాయి తాండకు చెందిన మాలవత్ ధను నాయక్‌ను సిబ్బంది పట్టుకునేందుకు ప్రయత్నించగా బైక్, సారాయి వదలి పారిపోయారని 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని సదరు పారిపోయిన వ్యక్తిపై కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. మరొక్క కేసులో గుమ్మితం తాండ గ్రామం నందు దాడులు జరపగా వార్తే వీరాంజనేయ నాయక్ అను వ్యక్తి వద్ద 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసినట్లు చంద్రహాస్ తెలిపారు. దాడుల్లో కర్నూలు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ కే నవీన్ బాబు, కానిస్టేబుల్ సిబ్బంది నరహరి రాజు, మధు, రామలింగయ్య, ఈరన్న మియు చంద్రపాల్ పాల్గొన్నారు.



## 31న జరిగే ప్రజా బహిరంగ సభను జయప్రదం చేయండి

**నందికొట్కూరు,మే 21,ప్రభాతవార్త:** ఈ నెల 31న సిద్దేశ్వరంలో జరిగే ప్రజా బహిరంగ సభను జయప్రదం చేయాలని రాయలసీమ ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాల యంలో సభ గోడ పత్రికలను విడుదల చేశారు. నంద్యాల జిల్లా కార్యదర్శి వై.నరసింహులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యా వంతుల వేదిక కో-కన్వీనర్ రత్నంఏసేపు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు దశాబ్దాల తరబడి రాయలసీమ వెనుకబాటు తనానికి వివక్షతకు పాలకుల నిర్లక్ష్యానికి గురవుతునే ఉందని ఫలితంగా ఈ ప్రాంతంలో కరువుతో వలసలు, రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని వారు తెలిపారు. తక్షణమే కూటమి ప్రభుత్వం సీమలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, విభజన చట్టంలో సీమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అధికారంలో వస్తున్న ప్రభుత్వాలు కేవలం అమరావతి, పోలవరం పనులపై మాత్రమే దృష్టి పెడుతున్నారి రాయలసీమకు అరకొర నిధులు మంజూరు చేస్తున్నారని, 1500 కోట్లతో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరును అంధించే సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. 31న జరిగే బహిరంగ ప్రజా సభకు రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజీద్‌మియా,ఆంజనేయులు, జయరాం, వెంకటేశ్వరగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలరాజు కుటుంబానికి అండగా ఉంటాం

**మంత్రాలయం,మే 21,ప్రభాతవార్త:** మంత్రాలయం పట్టణానికి చెందిన వడ్డే బాలరాజు మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ టిటిడి పాలక మండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి బుధవారం బాలరాజు మృతదేహాన్ని సందర్శించారు. మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కావున వడ్డే బాలరాజు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీఇచ్చారు. వీరివెంట వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య,వడ్డే నారాయణ,జనార్దన్‌రెడ్డి,శాంతయ్య తదితరులు ఉన్నారు.

## ఆశోకస్థంభం స్థాపన జాతి పురోగతికి చిహ్నాం

**ఆళ్లగడ్డ, మే 21, ప్రభాతవార్త:** ఆశోక స్థూపం స్థాపన మన జాతి పురోగతికి చిహ్నామని ప్రముఖ శిల్పి శిలాకృతి శిల్పుల ప్రాజెక్టు వ్యవస్థాపకుడు, జాతీయ అవార్డు గ్రహీత దురుగడ్డ హరిప్రసాద్ ఆచారి పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని శిలాకృతి స్టూడియో ప్రాంగణంలో ఆశోక్ స్థంభం ప్రాజెక్టు నూతన అవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర బ్భంగ ఆయన మాట్లా డుతూ ఆశోకుని సింహాస్థంభంతో కూడిన ఈ కళాకంఢాలు దేశ చరి త్ర, సంస్కృతి వారసత్వం యొక్క చిహ్నాలు అన్నారు. దీనిని ప్రతిఒక్కరు అదరించి ప్రోత్సహించాలని ఆశోక స్థూపాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. అనంతరం ఇన్నర్ వీల్ క్లబ్ ప్రసిడెంట్ జి ఉషారాణి మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో ఇంతటి గొప్ప ప్రాజెక్టు ఏర్పాటు జరగడం నిజంగా ఆళ్లగడ్డకే గర్వకారణం అన్నారు. అంతర్జాతీయస్థాయిలో ఆళ్లగడ్డ శిల్పాలకు నేడు గుర్తింపు రావడం జరిగిందని దేశ విదేశాల్లో మన శిల్పులు తయారుచేసిన దేవతామూర్తులు పూజలు అందుకుంటున్నాయని ఆమె కొనియాడారు. అనంతరం శ్రీశారదా శిల్పకళా మందిర వ్యవస్థాపకులు దురుగడ్డ రవీంద్రాచారి మాట్లాడుతూ తమ సోదరుడు హరిప్రసాద్ నాగార్జునసాగర్ పనికోసం విశాఖపట్నం నుండి ఆళ్లగడ్డకు వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకొని మాములు శిల్పకళకు భిన్నంగా శిలాకృతి శిల్పకళ ప్రాజెక్టును స్థాపించడం ఎంతో సుదినం అన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంగన్న, అవోపా నాయకులు వెంకటసుబ్బయ్య, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ అవిర్భావం నుండి పార్టీ మారని మండలంలో ఏకైక వ్యక్తి రామేశ్వర్‌రెడ్డి

**కొలిమిగుండ్ల, మే 21, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన నంద్యాల రామేశ్వర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ స్థాపించిన రోజు నుండి అదే పార్టీలో కొనసాగుతున్న రామేశ్వర్‌రెడ్డికి ఒక ప్రత్యేకత ఉంది. వివరాల్లోకి వెళ్లితే నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి నాటి నుండి ఈరోజు వరకు పార్టీలో కొన్ని పదవులు అనుభవించారు. అంకిరెడ్డి పల్లె గ్రామ టిడిపి నాయకుడిగా, మండల తెలుగుయువత అధ్యక్షుడిగా కొలిమిగుండ్ల మండల అధ్యక్షుడిగా ఐదుసారు, టిడిపి జిల్లా కార్యదర్శిగా రెండు సార్లు, స్టేట్ కార్యదర్శిగా నాలుగు సంవత్సరాలు కొనసాగినట్లు ఆయన తెలిపారు. 2014లో రామేశ్వర్‌రెడ్డి సతీమణి రమాదేవి కొలిమిగుండ్ల జడ్పీటిసి ఎన్నికల్లో పోటీచేసి ఓటమిచెందినట్లు తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎన్నికష్టాలైనా ఎన్నినష్టాలైన పార్టీ ఒకే పార్టీని నమ్ముకున్న మండలంలో ఏకైక వ్యక్తి నంద్యాల రామేశ్వర్‌రెడ్డికే దక్కిందని కొలిమిగుండ్ల మండల ప్రజలు చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.



## పాములపాడులో వేపచెట్టుపై పిడుగు పడి చెట్టు చీలిన వైనం

– విద్యుత్ స్థంబాల ఇన్సులెటర్లు దెబ్బతిని విద్యుత్‌కు అంతరాయం

**పాములపాడు (రూరల్), మే 21, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలో ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో బుధవారం ఉదయం వేపచెట్టుపై పిడుగుపడి చెట్టుకొమ్మలు చీలిపోయాయి. పిడుగుపడిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో గ్రామస్థులంతా ఉలిక్కిపడ్డారు. ఆ సమయంలో పొలాల్లో ఏవరు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదాలు జరగలేదు. కానీ విద్యుత్ స్థంబాల ఇన్సులెటర్లు బాగా దెబ్బతినడంతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పాములపాడు, మిట్టకందాల, చెలిమిల్ల, లింగాల, రుద్రవరం జూటూరు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. స్పందించిన విద్యుత్ అధికారుల స్థంబాల వెంట తిరిగి దెబ్బతిన్న ఇన్సులెటర్లను తీసివేసి కొత్త ఇన్సులేటర్లు వేసి విద్యుత్ సప్లయిని పునరుద్దరించారు. పిడుగుపడినప్పుడు పొలాల్లో ఏవరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.



## సచివాలయాల విలీన ప్రక్రియను ఆపాలి

– మండల విర్వోలు

**వెలుగోడు, మే 21, ప్రభాతవార్త:** ప్రభుత్వం సచివాలయలను రేషనలైజేషన్ పేరుతో రెండు సచివాలయాలను ఒక సచివాలయంగా చేస్తున్న విలీన ప్రక్రియను విరమించుకోవాలంటే మండల విర్వోలు, తహశీల్దార్‌శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడడుతూ ఎంపీడిఓలు మున్సిపల్‌కమిషనర్‌లు భూ విస్తీర్ణణంపై అలోచించకుండా రెవిన్యూ అధికారులను సంప్రదించకుండా అసంబంధిత నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రేషనలైజేషన్ విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విఆర్వో చక్రి, మహాబూబ్ బాషా, వేణుగోపాల్, అన్వర్ బాషా, సురేష్, జగదీష్, సుగుణాకర్, తదితర విఆర్వోలు పాల్గొన్నారు.

## నేడు పొట్లపాడులో శ్రీశ్రీశ్రీ లక్ష్మిచెన్నకేశవ ఆంజనేయస్వామి రథోత్సవం

– సిద్ధం చేసిన రథం

**దేవనకొండ, మే21, ప్రభాతవార్త;** మండలంలోని పొట్లపాడు గ్రామంలో గురువారం శ్రీశ్రీశ్రీ లక్ష్మిచెన్నకేశవ ఆంజనేయస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. బుధవారం ఉదయం నుంచి స్వామివారికి ప్రదోశ కాల పూజ, యాగశాల ప్రవేశం తదితర పూజా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గురువారం ఉదయం స్వామివారికి మహాగణపతిపూజ, నవగ్రహ మంటపారాధన, రథాంగహోమం తదితర విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడతామన్నారు. సాయంత్రం భక్తుల మధ్య రథం లాగడం జరుగుతుందన్నారు.



## మినీ మహానడుకు తరలిరండి

**వెలుగోడు, మే 21, ప్రభాతవార్త:** నంద్యాలలోని మార్కెట్‌యార్డులో గురువారం జరిగే మినీ మహానాడులో టిడిపి నాయకులు, కార్యకర్తలు , ఎన్టిఆర్ అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాల్సిందిగా టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి వీరభద్రుడు తెలిపారు. ఈసందర బ్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగోడు మండలం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉదయం 9 గంటలకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో టిడిపి నాయకులు మోమిన్‌రసూల్, సయ్యద్ రమణ, బాషా, గోవిందు తదితరులుపాల్గొన్నారు.

## చెరుకులపాడు నారాయణరెడ్డికి ఘన నివాళీలు



**తుగ్గలి,మే 21,ప్రభాతవార్త:** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ భర్త వైసిపి నియోజకవర్గం నాయకులు స్వర్గీయ చెరుకులపాడు నారాయణరెడ్డికి వైసిపి నాయకుఉ ఘన నివాళీలు అర్పించారు. బుదవారం బొందిమడుగుల గ్రామంలో వైసిపి నాయకులు ముని రంగారెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెరుకులపాడు నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు నారాయణరెడ్డి పేదప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశారని,పేదల హృదయాలో చిరస్థాయిగా నిలిపోయారని, అలాగే నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ నిత్యం ప్రజా సమస్యల పరిషాకరం కోసం చేశారని, హాయాంలో నియోజకవర్గం అభివృద్ధి చెందిందని వారు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు చెరుకులపాడు వెళ్ళి నారాయణరెడ్డి సమాధి వద్ద నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి శ్రీనివాష్‌రెడ్డి, ఏర్రగుడి రామచంంద్రారెడ్డి, రాతన మోహాన్‌రెడ్డి, ఎంపిపి హానుమంతు, అమర్నాథ్‌రెడ్డి,లంకాయ్‌పల్లె హానుమంతురెడ్డి, జొన్నగిరి గుత రఘు,బాబునాయక్ తదితరులు పాల్గొనా న్నరు.

## ఇంటి నిర్మాణాలు వేగవంతంగా చేపట్టాలి -పీడి

**తుగ్గలి,మే 21,ప్రభాతవార్త:** ప్రభుత్వం పేదకు మంజూరు చేసిన పక్కా గృహాలను వేగవంతంగా నిర్మించేందుకు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.చిరంజీవి తెలిపారు. బధవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, మండల స్థాయి అధికారులకు పక్కా గృహాల నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు లబ్దిదారులు సకాలంలో ఇంటి నిర్మానాలు చేపడితే బిల్లులు కూడా సకాలంలో మంజూరు అవుతాయని లబ్దిదారులకు అవగహాన కల్పించాలన్నారు. ఈ కార్యాక్రమంలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్‌కుమార్, ఎంపిడివో విశ్వమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు

– ఇన్‌చార్జి తహసీల్దార్ లక్ష్మి



**హాలహర్వి, మే21, ప్రభాతవార్త;** భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ లక్ష్మీ అన్నారు. బుధవారం మండలంలోని నిట్రవ్టి గ్రామంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి తహసీల్దార్ మాట్లాడుతూ గతంలో నిట్రవట్టి గ్రామంలో రీ సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. రీ సర్వేలో ఏవైనా తప్పులు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. భూ సమస్యలు ఉన్న ఐతులు పట్టాదారు పాసుపుస్తకం, అడంగళ్, రిజిస్ట్రేషన్ పత్రాలు జత చేసి అర్జీలు ఇవ్వాలని సూచించారు. అర్జీలు పరిశీలించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మంజుల భార్గవి, ఆర్ఐ మహేష్, వీఆర్వో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి

– ఎంపీడీఓ వరలక్ష్మి



**హాలహర్వి, మే21, ప్రభాతవార్త;** గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీఓ వరలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా ఉడాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉపాధి హామీ పనులు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మండలంలోని ఆరు వేలకు పైగా జాబ్‌కార్డులు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మండలంలోని మూడు వేల మంది మాత్రమే పనులకు వస్తున్నారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యత వహించి జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి పని కల్పించి కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. కొలతల ప్రకారం పనిచేసిన కూలీలకు రూ.350 వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీఓ చక్రవర్తి, టెక్నికల్ అసిస్టెంట్లు రాము, నాగరాజు, పుల్లయ్య, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో దొంగల అరెస్ట్..16 బైకులు స్వాధీనం

**- టౌన్ సిఐ శ్రీనివాసులను అభినందించిన ఎస్పీ, డిఎస్పీ**

**ఎమ్మిగనూరు క్రైం, మే 21 ప్రభాతవార్త:** బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను అరెస్ట్ చేసినట్లు ఎమ్మిగనూరు సిఐ శ్రీనివాసులు తెలిపారు. కర్నూలు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఎమ్మిగనూరు డిఎస్పీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, క్రైమ్ టీమ్, టౌన్ పోలీసు స్టేషన్ సిబ్బంది 21.05.2025వ తేది బుధవారం సాయంత్రం 3గంటలకు వచ్చిన సమాచారం మేరకు పట్టణ శివార్లలో గల ఉప్పర కొట్టాల కాలనీ మంత్రాలయం రోడ్ లో సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందిన ఉప్పరి వీరేష్ తండ్రి యుగంధర్ ను అరెస్టు చేసి అతని వద్ద ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలించబడిన మోటర్ సైకిల్ లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో మరో ముద్దాయి పోలకల్ గ్రామానికి చెందిన వర్ధన్ అలియాస్ ఇక్బాల్ పరారీలో ఉన్నాడని తెలిపారు. కోడుమూరు గ్రామానికి చెందిన అబ్దుల్ కలాం అలియాస్ మచ్చ కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ నందు నమోదైన కేసులో ముద్దాయి ప్రస్తుతం జైల్ లో ఉన్నట్లు తెలిపారు. ఎమ్మిగనూరు టౌన్ పోలీసు స్టేషన్ నందు 11 మోటర్ సైకిల్, కర్నూలు త్రీ టౌన్ పోలీసు స్టేషన్ నందు 02, కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్ నందు 01, సి.బెళగల్ పోలీసు స్టేషన్ నందు 01, బళ్ళారి గాంధీ నగర్ పోలీసు స్టేషన్ నందు 01, మొత్తం 16 మోటర్ సైకిల్ లు, వాటి విలువ సుమారు రూ.15,60,000 లు ఉంటుందని తెలిపారు. ముద్దాయిని రిమాండ్కు తరలించడం జరిగింది. ఈకేసులో ప్రత్యేక ప్రతిభను కనపరిచిన ఎమ్మిగనూరు టౌన్ సిఐ శ్రీనువాసులను జిల్లా ఎస్పీ, డిఎస్పీ అభినందించి ప్రశంశించడం జరిగింది. మోటర్ సైకిల్ వాహనదారులు వాహనాలను తప్పకుండా తాళం వేయాలని, సీసీ కెమెరాలు నిఘా ఉండే ప్రాంతాల్లో వాహనాలను ఉంచి వెళ్లాలని కోరారు. ఇంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు అనుమానాస్పద వ్యక్తులపై టౌన్ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలు జరిగిన వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు.




# ప్రమాదకరంగా జీడీపీ కుడి,ఎమడ కాలువల గట్లు

**- ద్విచక్రవాహనాలు,కార్లు స్కిడ్ అవుతూ ప్రమాదాలు**
**- అధికారులు స్పందించాలి**

**గోనెగండ్ల మే 21 ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల దగ్గర ఉన్న రహదారిపై మట్టి పేరుకు పోవడంతో వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇదే దారి వెంట పిల్లిగుండ్ల,నెరుడుప్పల,ఒంటెదుదిన్నె,ఎర్రబాడు,పత్తికొండ,ఈ దులదేవర బండ,బీ సెంటర్,బండగట్టు గ్రామాల ప్రజల రాకపోకలతో ఈరోడ్డు రద్దీగా ఉంటుంది.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టు కట్టకు వేసిన మన్ను కోట్టుకు వచ్చి రహదారిపై నిలుస్తుంది.దీంతో నీటి బురద కారణంగా వామానాల రాక పోకలకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికి దాదాపు 15 మంది ద్విచక్రవాహన దారుల వాహనాలు అదుపుతప్పి కింద పడటంతో వాహనదారులు గాయాల పాలైన సంఘటనలు చోటు చేసుకున్నాయి.అందులో ఇద్దరికి చేతిఎముకలు విరిగి సంఘటనలు చోటుచేసుకున్నాయి.ఏమాత్రం వాహనం అదుపుతప్పినా రహదారికి పక్కనే ఉన్న జీడీపీ కాలువలోని నీటిలో పడిపోవాల్సి ఉంటుంది. కుడి,ఎడమ కాలువలకు రక్షణ గోడ కట్టక పోవడంతో రాత్రి పూట మరింత ప్రమాదకరంగా మరింది. ఇప్పటికై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



## సాగుకు సన్నద్ధం అవుతున్న రైతన్న



**గోనెగండ్ల,మే,21,ప్రభాతవార్త**
ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ముందుగానే ప్రారంభమైంది.ఐదురోజుల ఆశించిన మేర వర్షం కురిసింది.ఈ వర్షానికి రైతులు పొలాల్లో దుక్కులు చేపట్టారు.గోనెగండ్ల మండలంలో తొలి వర్షానికి దుక్కులు చేసుకున్న రైతులు విత్తనాలు విత్తడం మొదలెట్టారు.బోర్లు,బావులు ఉన్న రైతులు ముందస్తు పొలం పనులు పూర్తి చేసుకున్న వారు తమ పంట పొలాల్లో వేరుశనగ,పత్తి,ఉల్లి,కంది,తదితర పంటలు సాగు చేసుకున్నారు.ఈ ఏడాది వర్షాలు ముందస్తుగా కురుస్తుండడంతో రైతులు సాగు చేసేందుకు సిద్దమవుతున్నారు.ఈ సారి సాధారణ విస్తీర్ణం కంటే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగవచ్చునని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## రోడ్డువిస్తరణకు తీసిన గుంతలో పడ్డ మోటారుసైకిల్

**- ఇరువురికి గాయాలు**

**రుద్రవరం, మే21, ప్రభాతవార్త**


మండలకేంద్రమైన రుద్రవరం నుంచి నరసాపురం వైపు రోడ్డు విస్తరణలో భాగంగా తీసిన గుంతలో మోటారు సైకిలు పడి ఇరువురు యువకులు గాయపడ్డారు. గ్రామస్తులవివరాల మేరకు బుధవారం రెడ్డిపల్లె గ్రామానికి చెందిన చిన్నఓబులేసు, మరో యువకుడు మోటరు సైకిలుపై రుద్రవరం వస్తుండగా పెట్రోలుబంకు సమీపంలో రోడ్డు విస్తరణకు తీసిన గుంతలో మోటారుసైకిలుతో పాటు పడి గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానిక ఒక ప్రైవేటు ఆసపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## జూన్ 1వతేది నుంచి రేషన్ డీలరు నుంచి సరుకులు పంపిణి

**: వాహనాలు రద్దు చేయడంపై హర్శం వ్యక్తం**
**: ఆత్మకూరు మండల డీలర్ల అసోయేషన్ అధ్యక్షులు శివప్రసాద్‌రావు**
**: రాష్ట ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రత్యేక అభినందనలు**
**: నేడు ఆత్మకూరు పట్టణంలో డీలరు ఆధ్వర్యంలో పాలాభిషేకం**

**ఆత్మకూరు,మే21,ప్రభాతవార్త:**


గత వైసిపి ప్రభుత్వంలో రేషన్ డీలరులను చిన్న చూపు చేసి ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహారించి కోట్లాది రూపాయాలు ప్రజాధనం కొల్లగొడుతూ వాహనాల ద్వారా రేషన్ పంపిణి కార్యక్రమాని ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్యాబినెట్ లో ఆమోదించడం వాహనాలను రద్దు చేసి జూన్ 1వతేది నుంచి రేషన్ దుఖాణాలలోనే డీలర్ల ఆధ్వర్యంలో రేషన్‌కార్డు కలిగి ఉన్న ప్రతి లబ్దిదారునికి సబ్సీడి బియ్యం, వివిద రకాల నిత్యావసర సరుకులను పంపిణి చేయడం జరుగుతుందని ఆత్మకూరు మండల రేషన్ డీలరుల అసోసియేషన్ అధ్యక్షులు శివప్రసాద్‌రావు బుదవారం విలేకరులతో మాట్లాడారు.. రేషన్ డీలర్ల వ్యవస్థను రద్దు చేయాలనే ఆలోచనను రాష్ట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిప్పికొట్టారని గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి రేషన్ డీలరులు నిరుపేద కుటుంబాలకు చెందిన రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ప్రతినెల నిత్యావసర సరుకులు పంపిణి చేసే విదంగా సేవలు అందించడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఇంటి వద్దకే రేషన్ పంపిణి అని చెప్పి కోట్లాది రూపాయాల ప్రజాధనం దుర్వినియోగం చేసి వాహనాలను కొనుగోలు చేయడం నేడు రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం వాహనాలను రద్దు చేసి డీలర్ల ద్వారా రేషన్ పంపిణికి సిద్దం చేయడంపై నేడు ఆత్మకూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసేందుకు సిద్దమైయ్యారని తెలిపారు. వాహనాలు రద్దు చేయడంతో వారికి రేషన్ డీలరుల తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఐటీడీపీ కన్వీనర్

**మద్దికెర, మే21, ప్రభాతవార్త;**



రాష్ట విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బుధవారం మండలకేంద్రమైన మద్దికెరకు చెందిన మండల ఐటీడీపీ కన్వీనర్ హుసేన్‌పీరా కలిశారు రంజాన్‌తోఫా, దుల్హన్ పథకాలను పునరుద్ధరించి ఇస్లామిక్ బ్యాంకును ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు ముస్లింలకు సక్రమంగా అందేలా చూడాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

# తవ్వారు - వదిలేశారు

**- అభద్రత నడుమ రోడ్డులో సాగుతున్న రాకపోకలు**
**- ప్రమాదాలు జరిగితే బాధ్యులెవరు?**
**రుద్రవరం, మే 21, ప్రభాతవార్త**

రహదారి మరమ్మత్తులకోసం తవ్వకాలు జరిపి అలాగే వదిలేయడంతో దారిన వెళ్లే వాహనదారులు, బాటసారులకు అభద్రతగా మారింది. వర్షాకాలం కావడంతో తవ్వకాలు జరిపిన గుంతలో నీరు చేరడంతో రోడ్డు ఉందని ముందుకు వెళితే ఊహించని ప్రమాదాలు చోటుచేసుకునే పరిస్థితి నెలకొంది. గుంతలు తవ్వి పనులు నిలిపివేయడాన్ని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

మండలకేంద్రమైన రుద్రవరం నుంచి నరసాపురం వరకు ఆర్అండ్‌బి రహదారి పనులు చేపట్టాల్సి ఉంది. అయితే పనులు మధ్యలోనే నిలిచిపోగా ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. నరసాపురం నుంచి రుద్రవరం మీదుగా మహదేవపురం వరకు ఎనిమిది సంవత్సరాల క్రితం ఆర్అండ్‌బి డబుల్‌రోడ్డు పనులను ప్రారంభించారు. కొండమాయపల్లె నుంచి రుద్రవరం మీదుగా నరసాపురం వరకు అప్పట్లో పనులు నిలిచిపోయాయి. పదిరోజుల క్రితం నిలిచిపోయిన రోడ్డు నిర్మాణపనులను కాంట్రాక్టరు ప్రారంభించారు.ఇందులో భాగంగా రుద్రవరం నుంచి నరసాపురం వరకు పనులు చేపట్టేందుకు రోడ్డుకు ఇరువైపుల అక్కడక్కడ సుమారు నాలుగు అడుగుల గుంతను యంత్రాలతో తవ్వారు. ఏమైందో తెలియదు కాని సదరు కాంట్రాక్టరు పనులు నిలిపివేసి యంత్రాలను పనులు చేస్తున్న ప్రాంతం నుంచి తీసుకువెళ్లారు, రోడ్డు నిర్మాణపనులు ఆలస్యంగా అయినా సరే పూర్తవుతాయని రుద్రవరంతో పాటు సమీప గ్రామాల ప్రజలు ఆశిస్తున్న సమయంలో అర్ధాంతరంగా పనులు నిలిచిపోవడంతో వాహనదారులు,ప్రజలు అయోమయంలోపడ్డారు. రోడ్డుకు ఇరువైపుల తవ్విన గుంతలతో ప్రమాదాలు చోటుచేసుకుంటే పరిస్థితి ఏమిటని వాహనదారులు, ప్రజలు భయపడుతున్నారు. సంవత్సరాలుగా రోడ్డు



అధ్వాన్నంగా ఉన్నా ప్రయాణం కొనసాగించామని, మరమ్మత్తుల పేరుతో తవ్వకాలు చేపట్టి కొత్తసమస్యను సృష్టించారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో గుంతల నిండా నీరుచేరి రహదారి కనపడక వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళలో ఈ రహదారిలో ప్రయాణం అంటే సాహసమే అని చెప్పవచ్చు. రోడ్డుపనులు నిలిచిపోవడంతో సంబంధిత అధికారులు స్పందించి పనులు చేపట్టి త్వరగా పూర్తిచేయకపోతే ప్రమాదాలు జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజలు, వాహనదారులు సూచిస్తున్నారు.

## విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్

**- బహిరంగంగా మద్యం సేవించే 94మందిపై కేసు**
**నంద్యాల, మే 21, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో రోడ్డుప్రమాదాల నియంత్రణకు, మద్యం, ఇసుక, గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల అక్రమరవాణా జరుగకుండ నియంత్రించుటకు ,శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్‌ను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి స్పెషల్‌డ్రైవ్‌లో జిల్లా వ్యాప్తంగా పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు. చట్టవ్యతిరేకంగాఅక్రమమద్యం కలిగి ఉన్న ఒకరిని అరెస్టు చేసి 95 క్వార్టరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. చట్ట విరుద్ధంగా బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని తెలుపుతూ జిల్లా వ్యాప్తంగా 94మందిపై కేసులు నమోదుచేయడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపే 18మందిపై కేసులునమోదుచేశారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడంతో పాటు మోటారువాహన చట్టాని ఉల్లంఘించిన 328మందికి రూ.2,46,380జరిమానా విధించడంతో పాటు 113మందిపై ఉన్న జరిమానాలకు సంబంధించి రూ.40,170 రికవరీ చేశారు. వెలుగోడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రజలకు చెందిన పిడిరైస్‌ను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టుచేసి ఒక బొలొరో వాహనంతో పాటు 25కిలోల 12 సంచులను స్వాధీనం చేసుకున్నారు. మట్కాను నిరోధించడంలో భాగంగా ఒకరిని అరెస్టుచేసి రూ.2,600 స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోశాంతిభద్రతల నియంత్రణ, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ కొరకు వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో గ్రామాలు, పట్టణాలలో పోలీసు అధికారులు గ్రామసభలు ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహనకల్పించారు. సైబర్‌నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డు, సిసివి నెంబర్ ఫోటోలు, ఆధార్ వివరాలు ఎవ్వరికి ఇవ్వవద్దని సూచించారు. ఎవరైనా మోసపోయినట్లయితే 1930కి ఫోన్ చేయాలని తెలిపారు. ప్రజల జీవితాలను నాశనం చేసే చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, జూదం వంటి వాటి నియంత్రణకు నిఘా ఉంచడంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## మరమ్మత్తులతో చెరువులను పటిష్టం చేయండి

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**



**నంద్యాల, మే 21, ప్రభాతవార్త ప్రతినిధి**
జిల్లాలోని చిన్ననీటిపారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్దరణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలులో మరమ్మత్తులు, ఆధునీకరణ, రెస్టోరేషన్ స్కీమ్‌పై మైనర్‌ఇరిగేషన్ అధికారులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్‌శాఖ ఎస్ఇ శివప్రసాదరెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వరప్రసాద్, పరిశ్రామలశాఖ జిఎం జవహర్‌బాబు, భూగర్భ జల డిప్యూటీ డైరెక్టర్ రఘునాథ్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ చిన్ననీటిపారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్దరణ పనులు చేపట్టేందుకు కేంద్రప్రభుత్వం 2005లో ఆర్ఆర్ స్కీమ్‌ను ప్రవేశపెట్టిందన్నారు. అంతకు ముందుగా జిల్లాలో మరమ్మత్తు, పునరుద్దరణ చేయవలసిన ట్యాంకులను గుర్తించి ఎకరాకు రూ.లక్ష మించకుండ వ్యయం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 116 ఇరిగేషన్ చెరువులకు సంబంధించి 91 ట్యాంకుల మరమ్మత్తులు, పునరుద్దరణ పనులు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఈస్కీమ్ ద్వారా రాష్ట్రనిధుల నుంచి40శాతం ఖర్చుచేస్తే 60శాతం నిధులు కేంద్రం నుంచి మంజూరు అవుతాయని కలెక్టరు తెలిపారు.

# వసుధ ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం : బీసీ ఇందిరా రెడ్డి

**: ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి సీనయ్య**
**: బీసీ ఇందిరా రెడ్డి చేతుల మీదుగా లక్ష రూపాయలు విలువ చేసే చెక్కుల పంపిణీ**
**: ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ ఇందిరా రెడ్డి, సిఐ ప్రవీణ్ కుమార్,సిఐ మంజునాథ రెడ్డి**

**బనగానపల్లె రూరల్ ,మే 21 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి సీనయ్య ఆధ్వర్యంలో వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజు ఆర్థిక సహకారంతో రాష్ట రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి, రాష్ట థాయ్ బాక్సింగ్ చైర్ పర్సన్ బిసి ఇంద్రా రెడ్డి చేతుల మీదుగా 12 మంది అనారోగ్యంతో బాధపడుతున్న వారికి దాదాపు లక్ష రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ మంతెన వెంకటరామరాజు మన ప్రాంతం వారు కాకపోయినా దాదాపు 12 సంవత్సరముల నుంచి ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి వసుధ ఫౌండేషన్ వారికి మరియు టంగుటూరి సీనయ్య అభినందనలు



తెలియజేశారు.అలాగే గతంలో ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం జరిగిందని తెలిపారు.ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి సీనయ్య మాట్లాడుతూ,గతంలో కూడా వసుధ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం 40 వేల పుస్తకాలు నియోజకవర్గంలోని అన్ని స్కూళ్లకు దాదాపు ఇవ్వడం జరిగిందని, అలాగే కరోనా కష్టకాలంలో దాదాపు పది మందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహకారం అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ ,రూరల్ సిఐ మంజునాథ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ,మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహకారంతో ఇంతటి గొప్ప సేవా కార్యక్రమం చేస్తున్నటువంటి టంగుటూరి సీనయ్య సేవలను కొనియాడారు. అదేవిదంగా రాబోయే కాలంలో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు,గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి,కోడి నగేష్ బాబు, ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షులు భరతుడు,సాదు కొట్టం వెంకటేష్,లాయర్ నాగేంద్ర రెడ్డి,ఎనకండ్ల ఖాదరు,మీరాపురం బత్తుల భాస్కర్ రెడ్డి, యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మోళిశ్వర్ రెడ్డి,బనగానపల్లె ఉపసర్పంచ్ బురానుద్దీన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీం బాబు,హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు సంఘం హైదర్,జోలపురం హరి,శేఖర్,రాంబాబు హరీష్ తదితరులు పాల్గొని ఇంతటి సేవా కార్యక్రమాలను చేస్తున్నటువంటి టంగుటూరి శీనయ్యను ఘనంగా సత్కరించారు.

## మరపురాని నేత దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి

**- చెరుకులపాడు దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి 8వ వర్ధంతి..**

**వెల్దుర్తి,మే21,ప్రభాతవార్త :** తన భర్త పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు మరపురాని మహానేతగా ఎదిగాడని దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి అని పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని చెరుకులపాడు గ్రామంలో బుధవారం దివంగత నారాయణరెడ్డి 8వ వర్ధంతిని ఆమె నారాయణరెడ్డి సోదరులు రాష్ట వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,కుటుంబసభ్యులు,5 మండలాల వైకాపా నాయకులు,కార్యకర్తలు,నారాయణరెడ్డి అభిమానులతో కలిసి నిర్వహించారు.దివంగత నారాయణ రెడ్డి, ఆయన తండ్రి శివారెడ్డి సమాధులపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం నారాయణరెడ్డి, అనుచరుడు సాంబశివుడి చిత్రపటానికి కంగాటి కుటుంబసభ్యులు,సాంబశివుడు కుటుంబసభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హత్యారాజకీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. పత్తికొండ నియోజకవర్గంలో త్రాగునీటి,మౌలికవసతుల కల్పనకు నారాయణరెడ్డి



అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారని,ప్రతిరోజు ప్రజలకు ఉపయోగపడే ఒక మంచి పని చేయకపోతే మనశ్శాంతి ఉండదనే వారని గుర్తుచేసుకున్నారు.ప్రజలందరితో మమేకమై ఎదిగాడ న్నారు. వైకాపా నాయకులను, కార్యకర్తలకు ఈ ప్రభుత్వంలే వేధింపులు ఎక్కువయ్యాయన్నారు.వారిని కాపాడుకునేందుకు పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకట్రామిరెడ్డి,కంగాటి వాసంతమ్మ, భువనేశ్వరమ్మ, కంగాటి శివారెడ్డి,కంగాటి రాంమోహన్‌రెడ్డి, కంగాటి వంశీధర్‌రెడ్డి,స్నేహమ్మ,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి,బుక్కాపురం శంకర్‌రెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి,బోయినపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,సీతారామయ్య,సంజీవరెడ్డి, మల్లి కార్జునరెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి,చక్రపాణిరెడ్డి,విక్రమసింహారెడ్డి,కేశవ్ పత్తికొండ నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా మహానాడుకోసం కమిటీల నియామకం



**కర్నూలు హాస్పిటల్, మే 21, ప్రభాతవార్తః**
22-05-2025న జరగనున్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ మహానాడు ఏర్పాట్ల కోసం బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ అధ్యక్షుడు పి తిక్కారెడ్డి పార్టీ నాయకులకు శ్రీయుతులు కె ఈ ప్రభాకర్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అకేపోగు ప్రభాకర్, కెవి సుబ్బారెడ్డి, వై నాగేశ్వర్‌రావుయాదవ్‌గార్లు కొన్ని కమిటీలను రూపొందించడంజరిగింది. ఈ కమిటీలను ఇందు వెంట జతచేయచున్నారు.

## యోగాంద్రలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయండి

**- సచివాలయసిబ్బందితో కమిషనర్ ఎస్ రవీంద్రబాబు**



**కర్నూలు మున్సిపల్, మే 21, ప్రభాతవార్తః**
కేంద్ర, రాష్ట ప్రభు త్వాలు సంయుక్తంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో చైత్యం కలిగించి మాసోత్సవ కార్య క్రమాల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సచివాలయ కార్యదర్శులను అదేశించారు. బుధవారం స్థానిక ఎస్బీఐ కాలనీలో నగరపాలక సమావేశం మందిరంలో అడ్మినిన్ అమిటీనిస్‌ప్లానింగ్ శానిటేషన్ కార్యదర్శులతో సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా ప్రాముఖ్యతను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించాలని 40 శాతంప్రజలు యోగాంధ్రలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన యోగాంధ్రయాప్‌లో సుముఖంగా ఉన్నవారి వివరాలను నమోదుచేయాలని వచ్చేనెల 21న కర్నూలులో జరిగే కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, ఆర్వో జునైద్ సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

**- రేషన్ వాహనాలను రద్దు చేయడం అన్యాయం**
**- మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**



**ఆదోనిలీగల్, మే21, ప్రభాతవార్త;**
నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. గత వైఎస్సార్సీపీ హయాంలో నిరుద్యోగులకు ఉపాధిని కల్పిస్తూ రేషన్ ట్రక్కులను ప్రవేశపెడుతూ ఉపాధిని కల్పించిందని తెలిపారు. అయితే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రేషన్ ట్రక్కుల నిర్వాహకుల ఉపాధిని కొల్లగొడుతూ వీధిపాలు చేస్తోందన్నారు. బుధవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగుల రాష్ట్రవ్యాప్తంగా 18 వేల మందకి పైగా ఉపాధిని పొందారని, 18 వేల ట్రక్కులు రోడ్లపై నడుస్తూ పేదల చెంతకే రేషన్ బియ్యాన్ని అందించాయన్నారు. అయితే నేడు చంద్రబాబునాయుడు అనుసరిస్తున్న విధానాలతో వందలాది మంది రేషన్ ట్రక్కుల నిర్వాహకులు ఉపాధిని కోల్పోయి నెలసరి కంతులు చెల్లించలేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారన్నారు. కూటమి ప్రభుత్వం రేషన్ వాహనాలను రద్దు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి వాటిని కొనసాగించాలని డిమాండ్ చేశారు.